# ఉత్తర భారతీయులకు అండగా ఉన్నాం.. భవిష్యత్తులో ఉంటాం..



దీపావళి స్నేహ మిలన్ కార్యక్రమంలో మాట్లాడుతున్న గోషామహల్ నియోజకవర్గ బీఆర్ఎస్ ఎన్నికల ఇన్‌చార్జి, తెలంగాణ రాష్ట్ర పోలీస్ హౌజింగ్ కార్పొరేషన్ చైర్మన్ కోలేటి దామోదర్ గుప్తా

- **తెలంగాణ రాష్ట్ర పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ కోలేటి దామోదర్ గుప్తా**
- **ఘనంగా నాంపల్లి ఎగ్జిబిషన్ మైదానంలో తెలంగాణ వైశ్య సమాజ్ దీపావళి స్నేహ మిలన్ కార్యక్రమం**

సుల్తాన్ బజార్, నవంబర్ 24: తెలంగాణ రాష్ట్రంలో ఉత్తర భారతీయులకు ప్రభుత్వం ఎల్లవేళలా అండగా నిలిచిందని, భవిష్యత్తులో కూడా పూర్తి స్థాయిలో సహకారం అందజేస్తామని గోషామహల్ నియోజకవర్గ బీఆర్ఎస్ ఎన్నికల ఇన్‌చార్జి, తెలంగాణ రాష్ట్ర పోలీస్ హౌజింగ్ కార్పొరేషన్ చైర్మన్ కోలేటి దామోదర్ గుప్తా పేర్కొన్నారు. శుక్రవారం నాంపల్లి ఎగ్జిబిషన్ మైదానంలో ఉత్తర భారతీయులు అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించుకునే దీపావళి స్నేహ మిలన్ కార్యక్రమాన్ని తెలంగాణ వైశ్య సమాజ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆయన మాట్లాడుతూ.. ఉత్తర భారతీయ సమాజ్‌కు చెందిన మార్వాడీలు, గుజరాతీలు, రాజస్థానీలకు చెందిన వారి సమస్యలను పరిష్కరించేందుకు భారత రాష్ట్ర సమితి కట్టుబడి ఉన్నదని అన్నారు. ఉత్తర భారతదేశానికి చెందిన నందకిశోర్ వ్యాస్ బిలాల్‌కు గోషామహల్ నుంచి బీఆర్ఎస్ అభ్యర్థిగా నిలబెట్టిందని అన్నారు. బిలాల్‌ను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా యాదగిరిగుట్టను అత్యంత సుందరంగా తీర్చిదిద్దడమే కాకుండా.. అతి పెద్ద చండీ యాగాన్ని నిర్వహించిన సీఎం కేసీఆర్ నిఖార్సైన హిందువని అన్నారు. ఉత్తర భారతీయులు గత పదేళ్ల కాలంగా ఎటువంటి ఆటంకం లేకుండా వ్యాపారాలను కొనసాగించుకుంటున్నారని, వచ్చే ఎన్నికలలో ఆలోచించి ఓటు వేయాలని కోరారు. గోషామహల్ బీఆర్ఎస్ అభ్యర్థి నందకిశోర్ వ్యాస్ బిలాల్ మాట్లాడుతూ.. మంత్రి కల్వకుంట్ల తారకరామారావు అనివార్య కారణాల వల్ల ఈ కార్యక్రమానికి రాలేకపోయారని తెలిపారు. తనకు మద్దతు పలికి భారీ మెజారిటీతో గెలిపిస్తే ఉత్తర భారతీయుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానని అన్నారు. గోషామహల్‌ను పదేళ్లు పరిపాలించిన ఎమ్మెల్యే రాజాసింగ్ కేవలం ధర్మం పేరిట అభివృద్ధిని విస్మరించారని అన్నారు. మంత్రి కేటీఆర్ గోషామహల్‌ను దత్తత తీసుకుంటానని హామీనిచ్చారని అన్నారు. ఈ ఎన్నికలలో తాను గెలిస్తే గోషా మహల్‌ను గచ్చిబౌలి తరహాలో తీర్చిదిద్దుతానని తెలిపారు. ఈ కార్యక్రమంలో సమాజ్ ప్రతినిధులు రవి ప్రసాద్, ఎంఎల్ అగర్వాల్, యోగేష్ సింగ్, కైలాశ్ దాలియా, సుధాకర్ షా, వినోద్ అగర్వాల్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఆర్వీ మహేందర్ కుమార్, గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ గడ్డం శ్రీనివాస్ యాదవ్, జైన్ మైనారిటీ కౌన్సిల్ ప్రతినిధులు జస్మత్ పటేల్, రిథేష్ జాగిర్దార్ తదితరులు పాల్గొన్నారు.

## యాంటి మైక్రోబయల్ రెసిస్టెన్స్ అవగాహన ర్యాలీ



బన్సీలాల్‌పేట, నవంబర్ 24 : గాంధీ దవాఖానలో శుక్రవారం 'వరల్డ్ యాంటి మైక్రోబయల్ రెసిస్టెన్స్' వారోత్సవాల ముగింపు సందర్భంగా అవగాహన ర్యాలీ, నాటక ప్రదర్శన, క్విజ్, పోస్టర్ పోటీలను నిర్వహించారు. హాస్పిటల్ ఇన్‌ఫెక్షన్ కంట్రోల్ కమిటీ (హెచ్ఐసీసీ), మైక్రోబయాలజీ విభాగం సంయుక్త ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమాన్ని డీఎంఈ డాక్టర్ కె.రమేశ్‌రెడ్డి, హెచ్‌తఐసీసీ చైర్మన్, సూపరింటెండెంట్ డాక్టర్ ఎం.రాజారావు ప్రారంభించారు. గాంధీ వైద్య కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కృష్ణమోహన్, ఆర్ఎంఓ డాక్టర్ జయకృష్ణ, మైక్రోబయాలజీ హెచ్ఓడీ డాక్టర్ జ్యోతిలక్ష్మి, డాక్టర్ అర్చన, వైద్యులు, నర్సులు, వైద్య విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రపంచ యాంటి బయాటిక్స్ అవేర్‌నెస్ వీక్ ర్యాలీ



నిష్ణాతులైన వైద్యులు రాసిన ప్రిస్క్రిప్షన్ ద్వారానే యాంటి బయోటికల్ మందులను రోగులు వాడాలని ఉస్మానియా దవాఖాన సూపరింటెండెంట్ డాక్టర్ బి.నాగేందర్ అన్నారు. శుక్రవారం దవాఖాన మైక్రోబయాలజీ విభాగం ఆధ్వర్యంలో ప్రపంచ యాంటి బయాటిక్స్ అవేర్‌నెస్ వీక్‌లో భాగంగా యాంటి మైక్రోబయల్ రెసిస్టెన్స్ నివారణపై అవగాహన కల్పించేందుకు నిర్వహించిన ర్యాలీకి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎంవోలు డాక్టర్ సాయిశోభ, డాక్టర్ అనురాధ, మైక్రోబయాలజీ విభాగం అధ్యాపకులు, వైద్యులు, పారా మెడికల్ సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు. *– సుల్తాన్ బజార్, నవంబర్ 24*


**कॆनरा बैंक** भारत सरकार का उपक्रम | **కెనరా బ్యాంక్** (భారత ప్రభుత్వ రంగ సంస్థ) | सिंडिकेट Syndicate

**రికవరీ సెక్షన్, ప్రాంతీయ కార్యాలయం–II, హైదరాబాద్, ఫోన్: 040-23438734.**
**E-మెయిల్ id: recrohyd@canarabank.com**

### ఇ-వేలం-అమ్మకం ప్రకటన

**సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6) నిబంధనతో చదువబడే సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కోసం ఇ-వేలం అమ్మకం ప్రకటన.**

సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖా పెట్టిన/చార్జ్ చేయబడిన దిగువ తెలిపిన స్థిరాస్తులు కెనరా బ్యాంక్ శాఖల యొక్క అధీకృత అధికారిచే నిర్మాణాత్మక/భౌతిక స్వాధీనం చేసుకోబడినవి, దిగువ తెలిపిన విధంగా కెనరా బ్యాంక్‌కు బకాయిలు +దానిపై లెక్కించని వడ్డీ మరియు బ్యాంక్ చార్జీలను రాబట్టుకొనుటకు ''ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలాగే మరియు అక్కడ ఏమున్నదో అదే విధంగా'' విక్రయించబడతాయని ముఖ్యంగా రుణగ్రహీత(లు) మరియు హామీదారు(లు), సాధారణ ప్రజలకు ఇందుమూలముగా తెలియజేయడమైనది.

**ఇ-వేలం తేది & సమయం: 26-12-2023న ఉ॥ 11.30 గం. నుండి మ॥ 12.30 గం. వరకు (అమ్మకం ముగిసే వరకు ప్రతిసారి 5 నిమిషాల కాలవ్యవధితో అపరిమిత పొడిగింపుతో) బయానా దాఖలుకు ఆఖరి తేది: 24.12.2023, సా॥ 5.00 గం.**

1 **బంజారాహిల్స్ శాఖ, హైదరాబాద్: రుణగ్రహీత(లు)/హామీదారు(లు) పేరు మరియు చిరునామా: రుణగ్రహీత(లు):** 1) M/s సిక్కోలు ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్, C-9, 2వ అంతస్తు, బంజారా గార్డెన్స్ అపార్ట్‌మెంట్, రోడ్ నం. 12, బంజారాహిల్స్, హైదరాబాద్, తెలంగాణ–500034 (రుణగ్రహీత), 2) శ్రీ చల్లా రమేష్, తండ్రి నాంచారయ్య చల్లా, 2-127, అమెరికన్ హాస్పిటల్ వెనుక, కొండపల్లి, VTC: కొండపల్లి, విజయవాడ, కృష్ణా జిల్లా, ఆంధ్రప్రదేశ్–521118 (డైరెక్టర్)–9949259411. 3) ఇంజేటి రూప, భర్త. సునీల్, గంధం రెసిడెన్సీ భవన్, 3 Ne బోయిన్‌పల్లి, హైదరాబాద్, తెలంగాణ–500011 (డైరెక్టర్)– 9133877930. 4) రాజేశ్వరి Bathuel కంకిపాటి, భర్త. బాబ్జీ, నం. 29–140/7/2/5, ప్లాట్ నం. 25, సర్వే నం. 325/1, దినకర్ నగర్, నేరేడ్‌మెట్, మల్కాజ్‌గిరి సర్కిల్, మల్కాజ్‌గిరి మండలం, రంగారెడ్డి జిల్లా, తెలంగాణ–500056 (హామీదారు & తనఖాదారు)–703182438.
మొత్తం బకాయిలు: 31.07.2023 నాటికి రూ. 1,23,27,214.70 (ఒక కోటి ఇరవై మూడు లక్షల ఇరవై ఏడు వేల రెండు వందల పద్నాలుగు రూపాయల డబ్బై పైసలు మాత్రమే) + 31.07.2023 నుండి దానిపై వర్తించని వడ్డీ మరియు బ్యాంక్ ఛార్జీలు.
**స్థిరాస్తి వివరాలు మరియు పూర్తి వివరణ:** రంగారెడ్డి మరియు GHMC మల్కాజ్‌గిరి సర్కిల్ పరిధిలో నేరేడ్‌మెట్, దినకర్ నగర్ వద్ద గల 960 చ.అడుగుల RCC ప్లింత్ ఏరియాతో సర్వే నం. 325/1, 276.0 చ.గజాలు లేదా 230.73 చ.మీటర్ల విస్తీర్ణం, ప్లాట్ నం. 59పై నం. 29–1407/2/5 కలిగిన ఇంటి యొక్క REM. ఆస్తి డైరెక్టర్ **శ్రీమతి ఇంజేటి రూప** అత్తగారైన **శ్రీమతి బి.కె. రాజేశ్వరి** పేరున కలదు. **సరిహద్దులు: ఉత్తరం:** పొరుగువారి భూమి, **దక్షిణం:** రోడ్, **తూర్పు:** ఇంటి నం. 28–143/60., **పడమర:** ఇంటి నం. 28–143/58.
**రిజర్వు ధర: రూ. 1,50,82,000/- బయానా: రూ. 15,08,200/- బిడ్ గుణకాలు: రూ. 50,000/-**

2 **బంజారాహిల్స్ శాఖ, హైదరాబాద్: రుణగ్రహీత(లు)/హామీదారు(లు) పేరు మరియు చిరునామా: రుణగ్రహీత(లు):** 1) **M/s శ్రీ JSLV ఇన్‌ఫ్రా ప్రైవేట్ లిమిటెడ్,** ప్లాట్ నం. 204, కళ్యాణి హ్యాబిటట్, ప్లాట్ నం. 468, ఫేజ్–3, రోడ్ నం. 87, జూబ్లీ హిల్స్, హైదరాబాద్, తెలంగాణ–500033(రుణగ్రహీత), 2) **మహ్మద్ షుజావుద్దీన్,** CO బహావుద్దీన్ మహమ్మద్, 11 55 334 D రెడ్ హిల్స్, హైదరాబాద్, తెలంగాణ– 500004, (డైరెక్టర్) & (తనఖాదారు), 3) **కాకర్ల షమి, తండ్రి రవీంద్ర బాబు,** 2, ఈస్ట్ వీరయపాలెం, దర్శి మండలం, ప్రకాశం జిల్లా, ఆంధ్రప్రదేశ్–523252.
మొత్తం బకాయిలు: 23.06.2023 నాటికి రూ. 1,02,00,213.86 (ఒక కోటి రెండు లక్షల రెండు వందల పదమూడు రూపాయల ఎనభై ఆరు పైసలు మాత్రమే) + 23.06.2023 నుండి దానిపై వర్తించని వడ్డీ మరియు బ్యాంక్ ఛార్జీలు.
**స్థిరాస్తి వివరాలు మరియు పూర్తి వివరణ:** హైదరాబాద్, రెడ్ హిల్స్, మున్సిపల్ నం. 11–5–334 కలిగిన సనా ఛాయిస్ ఆర్కేడ్, 4వ అంతస్తులో మున్సిపల్ నం. 11–5–334/C7d/301, (PTI No. 1071102766) కలిగిన నివాస ఫ్లాట్ నం. 301 యావత్తు యొక్క REM. విస్తీర్ణం 1490 చ.అడుగులు ఒక కార్ పార్కింగ్ మరియు 50 చ.గజాలు లేదా 41.8 చ.మీటర్ల భూమి అవిభాజ్య వాటాతో సహా. **ఫ్లాట్ సరిహద్దులు: ఉత్తరం:** ఖాళీ, **దక్షిణం:** కారిడార్, **తూర్పు:** ఫ్లాట్ నం. 302, **పడమర:** రెడ్ హిల్స్ వాటర్ ట్యాంక్. **అపార్ట్‌మెంట్ సరిహద్దులు: ఉత్తరం:** పొరుగువారి భూమి, **తూర్పు:** పొరుగువారి ఆస్తి, **పడమర:** రోడ్, **దక్షిణం:** పొరుగువారి ఆస్తి.
**రిజర్వు ధర: రూ. 71,56,000/- బయానా: రూ. 7,15,600/- బిడ్ గుణకాలు: రూ. 50,000/-**

**రిజర్వు ధరలో 10% బయానా మొత్తాన్ని అధీకృత అధికారి, కెనరా బ్యాంక్ బంజారాహిల్స్-II శాఖ, హైదరాబాద్ పేరున డిమాండ్ డ్రాఫ్ట్ రూపంలో చెల్లించవలెను లేదా కెనరా బ్యాంక్ అకౌంట్, బంజారా హిల్స్ రోడ్-II శాఖ, హైదరాబాద్ A/c. No. 13006209272434 IFSC కోడ్: CNRB0013006కు జమ అయ్యేల RTGS/NEFT/ఫండ్ ట్రాన్స్‌ఫర్ ద్వారా 24.12.2023, సా. 5.00 గం.కు లేదా ఆలోగా డిపాజిట్ చేయాలి.**

**అధీకృత అధికారి ముందస్తు అపాయింట్‌మెంట్‌తో ఆస్తిని 23.12.2023న ఉ.11.00 గం. మరియు మ.3.00 గం. మధ్య తనిఖీ చేసుకోవచ్చును.**

**అమ్మకం యొక్క సవివరమైన నియమ నిబంధనల కోసం కెనరా బ్యాంక్ వెబ్‌సైట్ (www.canarabank.com)లో ఏర్పాటు చేసిన 'ఇ-వేలం' లింక్‌ను రిఫర్ చేయండి లేదా ఏదేని పని రోజున కార్యాలయ వేళల్లో సంప్రదించండి: శ్రీ ప్రవీణ్ కుమార్, చీఫ్ మేనేజర్, కెనరా బ్యాంక్, బంజారా హిల్స్- II శాఖ, హైదరాబాద్. 040-23350805, 9440905004**


* బ్యాంక్‌కు తెలిసినంత వరకు ఎలాంటి తాకట్టు రుణభారాలు లేవు.

**తేది: 20/11/2023, ప్రదేశం: హైదరాబాద్** సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్.


# రూ.35లక్షల నగదు పట్టివేత

### కల్వకుర్తి కాంగ్రెస్ అభ్యర్థి డబ్బుగా అనుమానం



వాహనాన్ని తనిఖీ చేస్తున్న పోలీసులు


పట్టు బడిన నోట్ల కట్టలు

కందుకూరు, నవంబర్ 24 : హైదరాబాద్ నుంచి నాగర్‌కర్నూల్ జిల్లా కల్వకుర్తికి కారులో తరలిస్తున్న నోట్ల కట్టలు పోలీసుల తనిఖీల్లో బయటపడ్డాయి. కారులో నగదు తరలిస్తున్న ముగ్గురిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ ముగ్గురూ కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకులని, ఈ నగదు కూడా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కసిరెడ్డి నారాయణరెడ్డికి సంబంధించి ఉంటుందని స్థానికులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. పోలీసులు, స్థానికుల కథనం ప్రకారం.. హైదరాబాద్ నుంచి కల్వకుర్తి వైపు వెళ్తున్న ఓ కారును ఎల్బీనగర్ ఎస్ఓటీ పోలీసులు కందుకూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని ఫార్మాసిటీ రోడ్డులో అనుమానంతో తనిఖీ చేశారు. ఈ తనిఖీల్లో కారులో తరలిస్తున్న రూ.35లక్షల నోట్ల కట్టలు బయటపడ్డాయి. తదుపరి విచారణ నిమిత్తం స్వాధీనం చేసుకున్న నగదును కందుకూరు పోలీసులకు అప్పగించారు. వాహనం, నగదుతోపాటు తరలిస్తున్న ముగ్గురిని కూడా పోలీసులు అదుపులోకి తీసుకొని విచారిస్తున్నట్టు తెలిసింది. పోలీసుల అదుపులో ఉన్న ముగ్గురిలో కడ్తాల్ మండలం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు యాదగిరిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బిచ్చానాయక్, యూత్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు యాట నర్సింహ ముదిరాజ్ ఉన్నట్టు స్థానికులు తెలిపారు. కల్వకుర్తిలో ఓటర్లను ప్రలోభ పెట్టేందుకు కాంగ్రెసోళ్లు హైదరాబాద్ నుంచి నగదును తీసుకుళ్తూ పోలీసులకు పట్టుబడినట్టు స్థానికులు చెబుతున్నారు.

## పోతులూరి కాలజ్ఞానం సర్వమత సమానత్వం

### తెలంగాణ సాహిత్య అకాడమి చైర్మన్ జూలూరు గౌరీశంకర్



సిటీబ్యూరో, నవంబర్ 24 (నమస్తే తెలంగాణ) : పోతులూరి వీరబ్రహ్మం సర్వమత సమానత్వాన్ని ప్రతిష్ఠించిన మహా ప్రవక్త అని తెలంగాణ సాహిత్య అకాడమి చైర్మన్ జూలూరు గౌరీశంకర్ అన్నారు. పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి 415వ జయంతి సందర్భంగా ట్యాంక్ బండ్‌పై ఉన్న ఆయన విగ్రహానికి జూలూరు గౌరీశంకర్ పూలమాలలు వేశారు. ఈ సందర్భంగా విచ్చేసిన విశ్వకర్మలను ఉద్దేశించి మాట్లాడుతూ పోతులూరి తన రచనల ద్వారా సామాజిక విప్లవాన్ని సృష్టించారన్నారు. రాష్ట్రంలోని అన్ని విశ్వవిద్యాలయాల్లో విశ్వకర్మీయుల సహకారంతో పోతులూరి వీరబ్రహ్మం కాలజ్ఞాన ఉపన్యాసాలను ఏర్పాటు చేసేందుకు కృషిచేస్తామన్నారు. సమభావం, సమరాజ్యాన్ని కోరుకున్న పోతులూరి రచనలను ముద్రించి విస్తృతంగా అన్ని వర్గాలకు అందించవలసిన బాధ్యతను నిర్వర్తిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అమెరికాలో స్థిరపడిన తెలంగాణ విశ్వకర్మీయుడు తంగెళ్లపల్లి రమేశ్, బ్రిటన్‌లో స్థిరపడిన పాలస గురుమూర్తి, విశ్వకర్మ ఫౌండేషన్ అధ్యక్షుడు అడ్లూరి రవీంద్రాచారి, సంకోజు రఘువేందర్, కన్నెగంటి వెంకటరమణ, చింతోజు మాధవరావు, కొలనూరు శ్రీనివాసాచారి, తాడూరి శ్రీనివాసాచారి, డాక్టర్ నరేందర్, అన్న భీమోజు జితేందర్, రామ్మోహనరావు, తదితరులు పాల్గొన్నారు.

## మారుతి సుజికీ సబ్‌స్క్రిప్షన్ ఆఫర్..

జూబ్లీహిల్స్, నవంబర్ 24: మారుతి సుజికీ సబ్‌స్క్రిప్షన్ ఫైనాన్స్ మోడల్ కింద బాలాజీ ట్రాన్స్‌మూవర్స్ ప్రైవేట్ లిమిటెడ్ మారుతి సుజికీ కార్ల ఆఫర్‌ను అందించనున్నట్లు ఏసర్ మోటార్స్ మేనేజింగ్ డైరెక్టర్ మేజర్ పీటీ చౌదరి తెలిపారు. వినియోగదారులకు సౌకర్యవంతంగా నెలవారీ రుసుము ద్వారా వాహన ధర, రోడ్డు పన్ను, బీమాతో పాటు కారు నిర్వహణ కవర్‌ను అందజేయనున్నట్లు తెలిపారు. ఈ సబ్ స్క్రిప్షన్ కస్టమర్లను ఆకర్షిస్తుందని సుజికీ కమర్షియల్ సౌత్ ఈస్ట్ జోన్ బిజినెస్ హెడ్ అనింధ్య దత్తా తెలిపారు. ఈ కార్యక్రమంలో సుజికీ రీజనల్ మేనేజర్ బిక్రమ్ సతాపతి, మారుతి జెడ్ఎమ్ సాహిల్ అరోరా, లీజింగ్ ఏజీఎమ్ రెంజిత్ నాయర్, టీఎస్ఎమ్ ఎమ్ఐఎస్ఎల్ నాగేంద్ర, కుల్దీప్ సింగ్ పాల్గొన్నారు.

